(Test No. 112)

Test Name : TELUGU

Time : 90 minutes Maximum : 100 marks

Answer ALL questions.

Each question carries ONE mark.

1. నన్నయ ఎవరి కోరిక మేరకు భారతాంధ్రీకరణ చేశాడు?

   (a) రాజేంద్ర చోళుడు (b) రాజరాజ నరేంద్రుడు

   (c) రాజేశ్వరుడు (d) మనుమ సిద్ధి

2. నన్నయకు భారత రచనలో తోడ్పడినదెవరు?

   (a) నారాయణ భట్టు (b) నారాయణ స్వామి

   (c) తిక్కన (d) జాయప సేనాని

3. ఈ క్రింది వాటిలో నన్నయ రచన ఏది?

   (a) చాముండికా విలాసం (b) ఇంద్ర విజయం

   (c) రాఘవాభ్యుదయం (d) అన్నీ

4. "తను మధ్య దానొక్క కన్య సురనదీ తటమున నను" అను పద్యములో నున్న పద్య లక్షణం ఏది?

   (a) ద్విపద (b) ఆట వెలది

   (c) మధ్యాక్కర (d) మత్తేభం

5. సంస్కృతంలో వేద వ్యాసుడు ఏ పేరుతో భారతాన్ని రాశాడు?

   (a) జయ సంహిత (b) జయ

   (c) జయ కేతనం (d) జయనామం

6. భారతంలోని శాంతిపర్వం ఎన్ని ఆశ్వాసాలుగా విస్తరించబడింది?

   (a) ఎనిమిది (b) ఆరు

   (c) ఐదు (d) నాలుగు

7. తిక్కన రాసిన పర్వాలెన్ని?

   (a) 16 (b) 18

   (c) 15 (d) 17

8. మూషికా మార్జాలం కథలోని పిల్లి పేరు?

(a) మరిచుడు (b) గురునతుడు

(c) పలితుడు (d) రోమశుడు

9. అల్లసాని పెద్దనకు రాయలు అంకితమిచ్చిన గ్రామం?

(a) నందంపూడి (b) కోటపర్రు

(c) కోకటము (d) అంగడీ పురం

10. 'మను చరిత్ర' కు మరో పేరు?

(a) సారోచిషం (b) స్వారోచిషుడు

(c) స్వారోచిషమను సంభవం (d) మనువు

11. పెద్దన ఎన్నవ శతాబ్దం వాడు?

(a) 14 (b) 15

(c) 19 (d) 16

12. పెద్దన తండ్రి ఎవరు?

(a) దండనాథుడు (b) చొక్కనామాత్యుడు

(c) సింగనామాత్యుడు (d) శఠగోపయామాత్యుడు

13. మనోరమ చెలికత్తెలెవరు?

(a) కళావతి (b) విభావసి

(c) (a) మరియు (b) (d) ఎవరూ కాదు

14. 'తమకము' అనగా అర్థము?

(a) నుదురు (b) మోదము

(c) ముఖము (d) మోహము

15. ఈ క్రింది వారిలో మహిత సాహితీ మూర్తిగా పేరు గాంచినది?

(a) మధురవాణి (b) తరిగొండ వెంగమాంబ

(c) వేముకూర వెంకటకవి (d) అల్లసాని పెద్దన

16. మనుమ సిద్ధి ఏ ప్రాంతాన్ని పరిపాలించాడు?

(a) ఏలూరు (b) నెల్లూరు

(c) గూడూరు (d) గుంటూరు